# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 6 | పేజీలు: 5 | వెల: రూ.4/- | సోమవారం 25 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కారులో కొకైన్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం): కారులో కొకైన్ తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ అరెస్ట్ చేసింది. నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్.అంజిరెడ్డి వెల్లడించారు. రామ్‌కోఠిలోని వర్ధమాన్ బ్యాంక్ వద్ద చేపట్టిన తనిఖీల్లో ఇన్నోవా కారులో కొకైన్ తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. నాంపల్లికి చెందిన మిస్బాహిద్దీన్ ఖాన్, బంజారాహిల్స్‌కు చెందిన అలీ అస్గర్ గులాబీ, జుబైర్ అలీ (యూఎస్ఏ సిటిజన్)ను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 33.3 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు.

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ సాధిస్తాం

### ఇన్నోవేషన్స్, స్టార్టప్‌లకు తెలంగాణ సరైన వేదిక: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో తెలంగాణ హబ్ గా ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను మారుస్తున్నామని చెప్పారు. ఇవాళ హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్‌లో వైద్యపరికరాల తయారీలో స్వయం ప్రతిపత్తే లక్ష్యంగా జరుగుతున్న బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 లో పాల్గొన్న సీఎం.. ఈ సందర్భంగా 'ఇన్నోవేటింగ్ ఫర్ భారత్ -ది బయోడిజైన్' బ్లూ ప్రింట్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని పన్నులు, యుద్ధాలు, వాణిజ్యపరమైన అడ్డం కులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమయంలో ఆవిష్కరణలు చేయడానికి స్టార్టప్ లు ప్రారంభించడానికి సరైన వేదిక తెలంగాణ అని చెప్పారు. డేటా గోప్యతను పాటిస్తూనే ఇక్కడి ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన పరిశోధనలు నిర్వహించేలా మెడికల్ డేటాను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ,

..మిగతా 2లో



## సుప్రీం తీర్పుతో వారిలో భయం మొదలైంది

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

### పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్

### 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య

### కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు

### కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్

### నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై

..మిగతా 2లో

## సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి

### సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి

### సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

### గద్దర్, జైపాల్ రెడ్డిల మాదిరిగానే సురవరంకు సముచిత గౌరవం ఇస్తామని వెల్లడి

### మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ

2





## జూరాలకు కొనసాగుతున్న వరద

*గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 (నమస్తే ఉదయం) ఎగువ జలాశాయల నుంచి ప్రియదర్శిని జూరాల జలాశయానికి వరద కొనసాగుతోందని జూరాల అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జూరాలకు 3,72,000 క్యూసెక్కుల వరద రాగా.. ప్రాజెక్టు 37 క్రస్ట్ గేట్లు ఎత్తి 3,53,573 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ఆయకట్టు మీద ఆదారపడిన ఎడమ కాల్వకు 820, కుడి కాల్వకు 490, సమాంతర కాలువకు 600 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 6.585 టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.*

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

- దుర్గామాత మండపాలకు....
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అనుమతి ఉన్న మండపాలకే ఈ సౌకర్యం వర్తింపు
- ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలు
- వేగంగా జరుగుతున్న హైదరాబాద్ గణేశ్ మండపాల ఏర్పాట్లు
- తుది దశకు చేరిన ప్రఖ్యాత ఖైరతాబాద్ గణపతి విగ్రహం పనులు



హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం

..మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై చర్చ

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై న్యాయ సలహా కోసం ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఆదివారం (ఆగస్ట్ 24) భేటీ అయ్యింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై చర్చించనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదుల సలహాలు, సూచనలు స్వీకరించనుంది కేబినెట్ సబ్ కమిటీ. ప్రభుత్వం విధించిన గడువు ప్రకారం.. ఆగస్ట్ 28వ తేదీ లోపు కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంది. ఆగస్ట్ 29న కేబినెట్ సమావేశం నిర్వహించి సబ్ కమిటీ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై మంత్రి మండలి నిర్ణయం తీసుకోనుంది. శనివారం (ఆగస్ట్ 23) గాంధీభవన్‌లో తెలంగాణ

..మిగతా 2లో

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ సాధిస్తాం



మొదటి పేజీ తరువాయి...

కార్పొరేషన్లు, విద్యా సంస్థలు, రీసెర్చ్ సెంటర్స్ తో అనుసంధానం చేస్తామని చెప్పారు.మా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించిందని సీఎం చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ అవతరించబోతున్నదని అన్నారు. దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకునే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాధించడంలో వైద్య పరికరాలు, మెడ్‌టెక్ కీలకమైనవని.. ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ వంటివి హైదరాబాద్ లో అత్యంత కీలకమైనవని చెప్పారు. సుల్తాన్ పూర్ లో 302 ఎకరాల్లో దేశంలోనే పెద్ద మెడికల్ డివైజ్ పార్క్ ఏర్పాటు చేశామని ఇప్పటికే 60కి పైగా కంపెనీలు సుల్తాన్ పూర్ లో ఉన్నాయన్నారు. ఈ పార్క్ లో పరిశోధన, పరీక్ష, తయారీ కోసం ఉత్తమ మౌలిక సదుపాయాలను అందిస్తున్నామన్నారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని స్థానిక స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈలు గ్లోబల్ కంపెనీలతో పాటు కలిసి పనిచేస్తున్నాయన్నారు. చాలా ఏళ్లుగా మన మేధస్సుని ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. ఇప్పుడు మన ప్రజల మంచి కోసం పనిచేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందుకోసం మా ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని అవసరమైన సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.

## సుప్రీం తీర్పుతో వారిలో భయం మొదలైంది

మొదటి పేజీ తరువాయి...



సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు.

గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం

**తొలి భారతీయ నటుడిగా రికార్డ్**

**హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం**

**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు**

**ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్**

**ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం**

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)



నటసింహం నందమూరి బాలకృష్ణతన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై న్యాయ సలహా కోసం మంత్రులతో కమిటీని నియమించాలని పీఏసీ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్‌తో చర్చించి కమిటీని పీసీసీ చీఫ్‌మహేశ్ గౌడ్ ప్రకటించారు. మంత్రుల కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క ఉన్నారు. దేశంలోని నిష్ణాతులైన న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులతో సంప్రదింపులు జరిపి.. ఈ నెల 28లోగా నివేదిక ఇవ్వాలని కమిటీకి గడువు విధించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్‌చట్ట సవరణ ఆర్డినెన్స్‌కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండడంతో రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలో కమిటీ సంప్రదింపులు జరిపి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్

మొదటి పేజీ తరువాయి...

కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

## ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు.

ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్) , అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేయాలి

**స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లో అమిత్ షా**

న్యూఢిల్లీ, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

ఢిల్లీలో ఆఅఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ప్రారంభించారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. కేంద్ర శాసనసభకు తొలి భారతీయ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికైన శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం (ఆగస్టు24) నుంచి రెండు రోజులపాటు ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో విఠల్‌భాయ్ పటేల్,భారత పార్లమెంటరీ సంస్థల పరిణామానికి సంబంధించిన అరుదైన ఆర్కైవల్ రికార్డులు, ఫొటోలు, డాక్యుమెంట్లను ప్రదర్శించే ప్రత్యేక ప్రదర్శనను కూడా హోంమంత్రి ప్రారంభించారు. హోంమంత్రి మాట్లాడుతూ..దేశ స్వేచ్ఛ ఎంత ముఖ్యమో, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడం కూడా అంతే ముఖ్యమని నొక్కి చెప్పారు. భారతీయుల ఆలోచనల ఆధారంగా దేశాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నడపడానికి పునాది వేసే పని విఠల్‌భాయ్ పటేల్ చేశారని అన్నారాయన. సభ గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయవలసిన అవసరాన్ని షా నొక్కిచెప్పారు. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి సభ నిష్పాక్షికమైన వేదికను అందించాలన్నారు అమిత్ షా. సభ నిబంధనల ప్రకారం సభ సక్రమంగా జరిగేలా చూసుకోవడం ప్రతి సభ్యుని బాధ్యత అని అన్నారు.%ూ×%- ఆధారిత సాధనాలు వంటి డిజిటల్ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టనిర్మాణంలో పారదర్శకత, సామర్థ్యం ,ప్రతిస్పందనను బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యం అన్నారు అమిత్ షా.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ..రెండు రోజుల పాటు జరిగే స్పీకర్ల సమావేశం.. శాసనసభల నిర్వహణకు కొత్త విధానాలను అన్వేషించేందుకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ,అసెంబ్లీలు కేంద్ర బిందువులని..రెండూ సరిగ్గా పనిచేయకపోతే, ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతాయని రిజిజు అన్నారు. పార్లమెంటు ,రాష్ట్ర అసెంబ్లీలు సజావుగా పనిచేయడం చాలా ముఖ్యమైనదని ఆయన నొక్కి చెప్పారు. వ్యతిరేకత ,అడ్డంకి మధ్య వ్యత్యాసం ఉందని ప్రతిపక్షం సభ్యుల హక్కు అని, కానీ వారు పనితీరును అంతరాయం కలిగించలేరని రిజిజు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభల స్పీకర్లు ,డిప్యూటీ స్పీకర్లతో పాటు రాష్ట్ర శాసనమండలి చైర్మన్లు ,డిప్యూటీ చైర్మన్లను పాల్గొన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా, మంత్రులు కూడా హాజరయ్యారు.




## సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం)

సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు.

సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు

# సోలార్..స్వచ్ఛమైన ఇంధనం, అద్భుతమైన శక్తి వనరు



సౌర విద్యుత్ పాలకలను ఇండ్లపైన పెట్టుకున్న గ్రామాలు



సౌరసౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటుకు శంకుస్థాపన

### పునరుత్పాదక ఇంధన రంగానికి కొత్త ఊపిరి

### కరెంట్ ఆదా, పర్యావరణ పరిరక్షణ, తక్కువ నిర్వహణ ఖర్చులు, దీర్ఘ కాలిక ప్రయోజనం

### ప్లాంట్ ఏర్పాటు కి ప్రజలు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, ఆగష్టు 24(నమస్తే ఉదయం): సౌర శక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరెట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భవనాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యా సంస్థల భవనాలు ఇలా ప్రతీ శాఖ కి చెందిన ప్రభుత్వ భవనాల పైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాధనలను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను.. ఇప్పటివరకు మూడు మండలాల నుండి వచ్చాయని మిగతా మండలాల నుండి సంబంధిత అధికారులు రేపటిలోగా నివేదికలను ఇవ్వనున్నారని కలెక్టర్ తెలియజేశారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ లకు ఇచ్చిన ఆదేశాల మేరకు.... జిల్లా లో మొత్తం 1248 ప్రభుత్వ భవనాల్లో సోలార్ ఏర్పాటు కి అంచనా వేశామని 43.58 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తో 3,55,480 యూనిట్ ల విద్యుత్ వినియోగించుకునేల త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. దీని వల్ల దాదాపు నెలకు 18 లక్షల రూపాయల కరెంట్ బిల్లు లు ఆదా అవ్వనుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు ఒకే తరహాలో నిర్మించినందున వాటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్రస్థాయిలోనే డిజైన్ తయారవుతుందన్నారు.

సోలార్ ప్లాంట్‌తో పర్యావరణానికి మేలు, పునరుత్పాదక శక్తి లభ్యత, తక్కువ నిర్వహణ ఖర్చులు, విద్యుత్ బిల్లుల్లో ఆదా, దీర్ఘకాలిక పెట్టుబడి ప్రయోజనం ఉందన్నారు.

ప్రభుత్వ భవనాల తో పాటు.. సౌర శక్తి వినియోగించేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థ లు ముందుకు రావాలన్నారు.

ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పన్ను ప్రయోజనాలు వంటి ప్రోత్సాహకాలను అందుకోవాలన్నారు.

యూత్ అఫ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఇప్పటికే ఎర్ర గొల్ల పహాడ్, అజ్మీరా తండా, ఉస్తేపు గూడెం, మణికట్టు గూడెం లో 100 ఇళ్లకు 100 వీధి దీపాలు,జడ్పీ స్కూల్ లో 2 కిలోవాట్స్ సోలార్ ప్లాంట్ , గ్రామ పంచాయతీ కి 100 వీధి దీపాలు , వాటర్ ట్యాంక్ కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ అలాగే ఓబుళ కేశవపూర్ లో మెయిన్ రోడ్ నుండి ఊరి మొత్తంకి అలాగే స్పెషల్ గా ఎస్సి కాలనీ కి 100 వీధి దీపాలు, బాలాజీ గుడికి, వెటర్నరి, రైతు వేదిక, పీహెచ్సి, గ్రామ పంచాయతీ, హై స్కూల్, ఎస్సి కమ్యూనిటీ హాల్, చర్చ్ కి రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసారు

ఇలాగే ప్రజలు ముందుకు రావాలని... సౌరశక్తి ప్లాంట్ నిర్మాణంలో ప్రారంభ పెట్టుబడి తప్ప, ఇతర ఖర్చులు ఏవీ ఉండవని..సౌర విద్యుత్ ప్లాంట్ శబ్ద కాలుష్యాన్ని ఉత్పత్తి, వ్యర్థాలను ఉత్పత్తి చేయదని పర్యావరణంకు ఎంతో మేలు చేసే సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు మొగ్గు చూపించాలన్నారు

అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా... %ూవీ% సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన్ పథకం కింద గృహాలలో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ కోసం 1కిలోవాట్స్,వ్యవస్థకు రూ. 30,000 సబ్సిడీ, 2 కిలోవాట్స్ వ్యవస్థలకు రూ. 60,000 మరియు 3 కిలోవాట్స్ లేదా అంతకంటే ఎక్కువ వ్యవస్థలకు రూ. 78,000 సబ్సిడీ ఇస్తుందని. జిల్లా లో ఇప్పటి వరకు 230 మంది దరఖాస్తు చేసుకున్నరన్నారు.



## గద్వాల టౌన్ ఏవి ఓపి నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(నమస్తే ఉదయం): స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం రాజ వీధి నందు గద్వాల టౌన్ ఏ వి ఓ పి ఎ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ముఖ్య అతిథులచే వాసవి మాత ప్రార్థన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించడం అయినది అనంతరం నూతన అవొప కార్యవర్గమైన టౌన్ ఏ వి ఓ పి ఎ అధ్యక్షులుగా సూరే రవి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా చిదిరి బాలకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా వంగ గోవర్ధన్ శెట్టి ల ను జిల్లా అవొప అధ్యక్షులు మరిడి శ్రీకాంత్, కార్యదర్శి చిలుకూరి శివశంకర్, ఆర్థిక కార్యదర్శి ఆర్ఆర్ సుధీర్ ప్రమాణ స్వీకారం చేయించారు, కార్యవర్గ సభ్యులను అవొపా మాజీ అధ్యక్షులు పోలిశెట్టి వీరబాబు ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము అవొప ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మట్టి గణపతి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు నందిమల్ల సురేష్,పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నరహరి.శ్రీనివాసులు తాజా మాజీ కౌన్సిలర్, కోశాధికారి పత్తి రత్నాకర్ మహిళా సంఘం అధ్యక్షురాలు మధుమతి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బాణాల వెంకటరమణ , పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జిల్లా ఆసుపత్రిలో ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంబిస్తున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### భువనగిరి ఎంపీ నిధులతో

## జనగామ జిల్లా ఆసుపత్రిలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

జనగామ, ఆగస్టు 24 (నమస్తే ఉదయం): భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనగామలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆదివారం జనగామలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, బంధువులు, సిబ్బందికి పరిశుభ్రమైన తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీ తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యం అన్న నినాదంతో ప్రజల ఆరోగ్య భద్రత కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా రోజు వారీ వందలాది మంది పరి శుభ్రమైన తాగు నీటిని పొందబోతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచ రాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, పిఏసీఎస్ ఛైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, సర్వల నర్సింగ్ రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గనిపాక మహేందర్, సుధాకర్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి, జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, డీసీసీ కార్యదర్శి చిర్ర హన్మంత రెడ్డి, జాయ మల్లేష్, వేముల మల్లేష్, మోర్తాల ప్రభాకర్, బండారి శ్రీను, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల సమ్మయ్య, జిల్లా సందీప్, వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు హరీష్, జినుకల రాజు, లింగాల రాజి రెడ్డి, నీలం మహేంద్ర, అఖిల్, రాజేష్, మోహన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అట్టహాసంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

కేటిదొడ్డి, ఆగస్టు24 (నమస్తే ఉదయం) త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కేటిదొడ్డి శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రేణప్ప, ఉత్సవ నిర్వాహకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు కొండాపురంలో వేడుకలు జరిగాయి. చివరి రోజు ఆదివారం శ్రీకృష్ణ భగవానుడికి త్రైత భక్తులు పూజలు చేశారు. ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు జగత్ గురువు శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపును కోలాటాలు, నృత్యాలు, భగవద్గీత శ్లోకాలు పఠిస్తూ రంగరంగ వైభవంగా జరిపారు. భగవానుడిని పల్లకిని భుజస్కందాలపై మోసుకుంటూ జేజేలు పలుకుతూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తుంటే గ్రామస్తులు స్వామివారికి పూలు, టెంకాయలు సమర్పిస్తూ ఎంతో గొప్పగా ఆదరించారు. భగవానుడి కృపా కటాక్షములు పొందారు. ఈ సందర్భంగా రేణప్ప, ఉత్సవ నిర్వాహకుడు ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవద్గీత గ్రంథం తప్పనిసరి ఉండాలని అన్నారు. భగవద్గీత పఠనం ద్వారానే మోక్ష సిద్ధి కలుగుతుందని వివరించారు. సాక్షాత్తు దేవుడే జన్మ తీసుకొని శ్రీ కృష్ణ భగవానుడి అవతరించి దేవుని జ్ఞానాన్ని భగవద్గీత ద్వారా ఇచ్చాడని వెల్లడించారు. గీతను తెలుసుకొని రాతను మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి జీవుని కర్తవ్యమని తెలిపారు. అందుకు ఆనంద గురువు అందించిన త్రైత సిద్ధాంత భగవద్గీత చదవాలని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులిలు వీరేశ్, బలవేరు వీరన్న, నర్సమ్మ, రాయచూర్ శివరాజ్ , అంజినేయ్య , ప్రబోధ సేవ సమితి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(నమస్తే ఉదయం) సమాజంలో ఆపద, అత్యవసర సయమంలో రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని గద్వాల సీఐ టంగుటూరి శ్రీను పిలుపునిచ్చారు. విశ్వబంధుత్వ దినోత్సవం దాది ప్రకాష్ మణి 18 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం గద్వాల బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో రాజయోగ సేవ కేంద్రంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అయ్యేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇది స్ఫూర్తిదాయకం కావాలన్నారు. స్థానిక రాజయోగ కేంద్రం యొక్క పంచాలకురాలు బీ కే మంజుల మాట్లాడుతూ రక్తాన్ని ఏ ఫ్యాక్టరీలో లాబరేటరీలో తయారు చేయలేం ఈ విలువైన బహుమానం ఇవ్వడం ద్వారా ఇతరులను రక్షించగలుగుతాం, రక్తదానం చేసేటప్పుడు నేను శుద్ధ పవిత్ర ఆత్మను ఈ రక్తం ఎవరిలోకైతే వెళ్తుందో వారు కూడా శుద్ధ పవిత్ర ఆత్మలుగా తయారు కావాలని సంకల్పం చేయించారు. రక్తదానం ఇవ్వడానికి ఎవరు భయపడకూడదు అని గర్భిణీ స్త్రీలకు, యాక్సిడెంట్లో గాయపడిన వారికి ఎంతో ఉపయోగపడుతుందని గద్వాల రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి రమేష్ సూచించారు. అనంతరం గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ వారూ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం, రక్తదానం చేసిన మూడు నెలల తర్వాత మళ్లీ రక్తదానం చేయొచ్చు అని తద్వారా ఎలాంటి హానికరం లేదని తెలియజేశారు. రక్తదానం చేయడం అంటే ఒక పుణ్య కార్యాలు చేయడం అని అయ్యప్ప రెడ్డి తెలియజేశారు. 40 మంది పైగా రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు. అనంతరం బ్రహ్మకుమారిష్ ఆధ్వర్యంలో బ్లడ్ డునేట్ చేసిన వారికి సర్టిఫికెట్స్, పండ్లు అందజేశారు. బ్రహ్మకుమారి సభ్యులు విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా దాది ప్రకాష్ మణి గారి దివ్య సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీష్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు




గట్టు, ఆగస్టు 24(నమస్తే ఉదయం) గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరం పై పోలీసులు దాడులు నిర్వహించగా ఇద్దరిని అదుపు లోకి తీసుకుని వారి నుంచి రూ.5,600 నగదు, రెండు సెల్ ఫోన్ లు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.గట్టు ఎస్ఐ కేటి మల్లేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో చాగదోణ గ్రామ శివారులో గల గట్టులో గుట్టుచప్పుడు కాకుండా పేకాటడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు పేకాటస్థావరంపై దాడులు నిర్వహించారు. పేకాటడుతున్న ఇద్దరిని అరెస్టు చేశారు. మరో అయిదుగురు పేకాట రాయుళ్లు పరారయ్యారు. నిందితుల నుంచి రూ.5,600 నగదు, 5 ద్విచక్ర వాహనాలు, 2 సెల్ ఫోన్లు, మూడు డబ్బాల పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. అరెస్టు అయిన వారిలో ఉప్పలకు చెందిన కురువ మద్దిలేటి, బోయ తిమ్మప్ప (తుమ్మలపల్లి) ఉండగ, ఉలిగేపల్లికి చెందిన కురువ జయన్న, లక్ష్మిరెడ్డి, నిమ్మకాయలు, మునయ్య, ఆనంద్ రాజ్, వాయిలాల చిన్న, ఆంజనేయులు(మిట్టదొడ్డి) (మిట్టదొడ్డి) నాగేంద్ర గౌడ్( తప్పెట్ల మొరుసు) తో పాటు మరికొందరు పరారిలో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడులో కానిస్టేబుల్స్ స్వామి, రాజు, బుడ్డన్న, రామాంజి, ప్రకాష్, భరత్ కుమార్ లు పాల్గొన్నారు.

# మక్తల్ జాతరకల్లా కోనేరును
# అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం

## పడమటి అంజన్న కోనేరు సుందరీకరణ పనులను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి





మక్తల్, ఆగస్టు 24, (నమస్తే ఉదయం): రాబోయే డిసెంబర్ నెలలో జరగబోయే మక్తల్ పట్టణ పడమటి ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు... కోనేరును ఎవరూ ఊహించని రీతిలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డైరీ క్రీడా , మత్స్య శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయ కోనేరు సుందరీ కరణ పనులను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... పడమటి ఆంజనేయస్వామి కోనేరును గతంలో ఎవరూ పట్టించుకోలేదని, పూర్తిగా అపరిశుభ్రంగా మారిందని, అయితే కోనేరును పూర్తిగా సుందరీకరణ చేసి, తిరుమల, యాదగిరి గుట్ట తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్ది.. రాబోయే జాతర ఉత్సవాలకు భక్తులు కోనేటిలోనే స్థానమాచరించి స్వామివారిని దర్శించుకునే లాగా చర్యలు చేపడతామని తెలిపారు. పూర్తిగా ఎమ్మెల్యే సొంత నిధులతో సుందరికరణ పనులు చేపడుతున్నామని, ప్రముఖ ఆర్కిటెక్చర్ కల్పన కోనేరు సుందరీ కరణ పనులను పర్యవేక్షిస్తున్నారని అన్నారు.పడమటి ఆంజనేయ స్వామి భక్తులు, పట్టణ వాసులు సైతం కోనేరు సుందరీకరణ పనులలో భాగం కావచ్చని, ప్రతి ఒక్కరూ తలా చేయి వేసి కోనేరును మరింత సుందరంగా తయారు చేసుకునేందుకు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆర్కిటెక్చర్ కల్పన మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా కోనేరులను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు తాము భాగస్వామ్యం అవుతున్నామని, అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు కోనేరుల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ప్రాణేశా చారి, ఈవో శ్యాం సుందరాచారి, మున్సిపల్ ఏఈ నాగ శివ, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్, కట్టా సురేష్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, కావలి తాయప్ప, కావలి ఆంజనేయులు , చంద్రశేఖర్ గౌడ్, హేమ సుందర్, గాయత్రి అనిల్ వల్లంపల్లి లక్ష్మణ్ , ఆడేం శ్రీనివాసులు, పూజ శివ, కల్లూరి గోవర్ధన్, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్ ,మందుల నరేందర్, గుడేబల్లూరు నాగరాజ్, కావలి రాజేందర్, మామిళ్ళ ఆంజనేయులు , జి.రవికుమార్ ,కృష్ణ , మహమ్మద్ శలం, నూరుద్దీన్, ఫయాజ్ ,ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధి నమూనాగా హైదరాబాద్

మియాపూర్ నరేన్ గార్డెన్ జరిగిన బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి కేటీఆర్



## టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శేరిలింగంపల్లి, ఆగష్టు: 24 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి అభివృద్ధి హైదరాబాద్ కు నమూనాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. మియాపూర్ లోని నరేన్ గార్డన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథి విచ్చేసి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే గా అరికెపూడి గాంధీ గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీ వదిలి వెళ్ళారని విమర్శించారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రిగా కేసిఆర్ భాద్యత చేపట్టిన కొన్ని రోజుల్లోనే రాష్ట్రంలో విద్యుత్ మంచి నీటి సమస్య లేకుండా పాలన సాగిందని ప్రస్తుతం కరెంటు వచ్చేది పోయేది ప్రజలకు అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. పది నెలల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని వంద కార్పోరేటర్లను గెలిపించుకోవాలి ప్రజలకు పిలుపునిచ్చారు. అప్పుడు టిడిపి నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి జంపు చేశారని ఎద్దేవా చేశారు. ప్రతి సినిమాలో కనబడే దృశ్యాలు శేరిలింగంపల్లి జరిగిన అభివృద్ధేనని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అంటే అభివృద్ధికి నమునగా మారింది. 9500 కోట్ల రూపాయలతో కేబుల్ బ్రిడ్జి అండర్ పాసులు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామన్నారు. 58,59 జివోల ద్వారా ప్రభుత్వ భూములు నివాసముంటున్న అనేక మంది పేద ప్రజలకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి కుల మతాలు చూడ కుండా అందరికీ అదుకోవడం జరిగిందని అందుకే 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్లో బిఅర్ఎస్ పార్టీకి అధిక ఎమ్మెల్యే లను గెలిపించారని చెప్పారు. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి ఒక సిటు రాలేదని గుర్తు చేశారు. ప్రజలు కేసీఆర్ పై నమ్మకంతో బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను గేలిపిస్తే ఆస్తులను కాపాడుకోవడం కోసం పార్టీలు మారారని విమర్శించారు. పింఛన్లు పేంచుతామని ప్రజను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కోత్త ప్రభుత్వపై ఆరు నెలల పాటు ఎటువంటి ఆరోపణలు చేయకుండా ప్రభుత్వానికి ఇబ్బంది పేట్టవద్దని కేసిఆర్ తేలిపారనితెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన హామీలు నెరవేర్చకపోగా అప్పులు పాలు చేశారని కేసిఆర్ పై అబ్ధాలు ఆరోపిస్తున్నారు.

### కరోనా సమయంలో కుడా రాష్ట్రంలో అభివృద్ధి అగలేదు..

అప్పులపాలు అని చేప్పే కాంగ్రెస్ పార్టీకి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు, స్పికర్ ప్రజలను తప్పు దావా పట్టించే విధంగా అబ్ధాలు వల్లిస్తున్నారని చెప్పిన కేటీఆర్ హైడ్రాను అడ్డుపేట్టుకోని పేద వాడి గుడిసేలు కులగోడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాని అదే హైడ్రా శేరిలింగంపల్లి దుర్గం చెరువులో ముఖ్యమంత్రి సోదరుడు ఇండ్లు కట్టుకుంటే అది కులగోట్టే దమ్ము హైడ్రా కు ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్.అర్. ట్యాక్స్ వాసులు చేస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వయంగా చేప్పారన్నారు. కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో రేండు లక్షల రూపాయలు ఖర్చు చేసి నాలుగు హస్పటల్ లు రైతు బంధు గ్రేటర్ హైదరాబాద్ 26 ఎస్ టి పి ప్లాంట్లు నిర్మాణం చేయడం జరింది. రేవంత్ రెడ్డి రేండు సంవత్సరాల్లో రేండు లక్షల ఇరవై కోట్లు అప్పు చేసి పేద ప్రజలకు ఇచ్చిన ఒక్క హమి కుడా నేరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దసరా రంజాన్ క్రిస్మస్ తోఫా ఓక్కటైన ఇచ్చారాని ప్రశ్నించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి వేళ్ళినట్లు చేపుతున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనుల ఎమైన చేపట్టారా అన్నారు. సోంత ఆస్తులు కాపాడుకోవడానికి వేళ్ళిన అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వేళ్ళిన ఎమ్మెల్యేలు ఉప ఎన్నికలు వస్తే గేలుస్తారా అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో అడిగితే ఎక్కడున్నాను అక్కడే ఉన్నాని అంటున్నారని తెలిపారు. బిఅర్ఎస్ పార్టీలో ఉంటే మరి ఈరోజు సమావేశానికి ఎందుకు రాలేదు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో చేప్పుకోలేని పరిస్థతిలో ఉన్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక సీటు కూడ దక్కదని జోష్యం చెప్పారు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీకి గేలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు రంగారావు సాయిబాబా, టిఆర్ఎస్ వీ నాయకులు రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, మహిళా నాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

## పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, ఆగష్టు 24 (నమస్తే ఉదయం): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వినాయక చవితి పండుగ సందర్భంగా పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు.ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి సునీత ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన రెండు వేల వినాయక మట్టి ప్రతిమలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నామన్నారు. పాలకుర్తిలో 300, స్టేషన్ ఘన్పూర్ లో 500, కలెక్టర్ కార్యాలయంలో 200 మిగతా ప్రతిమలను జనగామ మున్సిపాలిటీ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆధ్వర్యంలో 1000 వినాయక ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వివిధ రంగుల వినాయక ప్రతిమల ద్వారా వివిధ విషరసాయనాల వలన జలాన్ని శుద్ధి చేసే నీటిలోని క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున విధిగా మట్టి ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు కృషి చేద్దామన్నారు.




సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమేష్‌కు సన్మానం

# సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేష్‌కు సన్మానం

జనగామ, ఆగష్ట 24 (నమస్తే ఉదయం): ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ వర్క్ షాప్ లో జనగామ నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సందర్బంగా జిల్లాలోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేష్ కు శాలువా కప్పి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ జనగామ జిల్లా అధ్యక్షుడు కాముని రాము, ముఖ్య సలహాదారులు అమృత ఆంజనేయులు, జిల్లా సభ్యుడు నరేందర్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు ఎనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్, కుటుంబ భరోసా వీరు నాయక్, నవీన్, వెంకట్, నర్సింహులు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మంత్రాలయం పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి

కొత్తకోట, ఆగస్టు 24 (నమస్తే ఉదయం) కర్ణాటక రాష్ట్రంలో పంచముకీ ఆంజనేయ స్వామిని సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి దర్శించుకున్నారు. అదేవిధంగా మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని భీమ్ రెడ్డి దర్శించుకున్నారు.

# ఓట్‌చోరీతోనే బండి సంజయ్ గెలుపు

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

కరీంనగర్, ఆగస్టు 24 (నమస్తే ఉదయం) ఓట్‌చోరీతోనే కరీంనగర్‌లో బండి సంజయ్‌కుమార్ గెలుపొందాడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం గంగాధర మండలంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి నిర్వహించిన జనహిత పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మధురానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు దొంగోట్లతోనే గెలిచారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. రాహుల్‌గాంధీ బయటపెట్టిన ఓటర్ జాబితా చూస్తే స్పష్టమవుతుందన్నారు. లక్షలకుపైగాదొంగ ఓట్లు చేర్చడం, ఒకే అడ్రస్‌పై వందల ఓట్లు, జీరో అడ్రస్‌లపై వేల ఓట్లు ఉన్నాయన్నారు. ఒకే ఎపిక్ నంబర్‌పై వేర్వేరురాష్ట్రాల్లో ఓట్లు ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు.

# కనీస వేతనాలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించండి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(నమస్తే ఉదయం) కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేలు అమలు చేసి,ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహా డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సరస్వతి పాఠశాలలో నిర్వహించిన సీఐటీయు గద్వాల మండల మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1957 లోనే ఇండియన్ లేబర్ కమిషన్ కార్మికుడు జీవనం కొనసాగించాలంటే 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని సూచనలు చేసిందని గుర్తు చేశారు.శ్రమ లేనిదే ఉత్పత్తి లేదని,ఉత్పత్తి లేనిదే సమాజ పురోగతి ఉండదని అటువంటి కార్మికుడు సంపదను సృష్టిస్తుంటే శ్రమకు తగ్గ ఫలితం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.కార్మికులు ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనకపోతే సమాజ తిరోగమనం ప్రారంభమవుతుందని అన్నారు.అటువంటి శ్రామికుడికి శ్రామికుడు చేసే ఉత్పత్తికి గౌరవం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ప్రస్తుత కాలంలో కార్మికుడు జీవనం కొనసాగించాలంటే విద్య,వైద్యం,వస్త్రాలు ఇంటి అద్దెకు,కనీసం నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని పెట్టుబడిదారి పాలకులు పట్టించుకోవడం లేదని వారి దృష్టి అంతా సంపద కేంద్రీకరణ పైనే ఉందని విమర్శించారు.కార్మిక వర్గం సంఘటితమై కనీస వేతనాల కోసం,ఉద్యోగ భద్రత కోసం సిఐటియు ఆధ్వర్యంలో జరిగే



రాజీలేని సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం గద్వాల సీఐటీయు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా మహేష్ కుమార్, కమిటీ సభ్యులుగా రాజేష్,తిమ్మప్ప,వెంకట్రామయ్య,పద్మ, నాగప్రమీల,శివ,మల్లేష్,రఘు,బీచుపల్లి, తస్లీమ,రామకృష్ణ,నరేష్,సీతారాం, శశికళలతో 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత,హమాలీ సంఘం తిరుపతన్న,అశోక్,రామకృష్ణ దాన పరిశ్రమ కార్మికులు,పరశురామ్,మల్లేష్, సివిల్ సప్లై కార్మికులు హనుమన్న,నరేష్ ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులు సంతోషమ్మ,మహేశ్వరీ,శాంతమ్మ,వసతి గృహ కార్మికుడు భాస్కర్,అవుట్ సోర్సింగ్ కార్మికులు నరసింహ, వివో ఏ తిమ్మప్ప, స్వీపర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



## గద్వాల మున్సిపాలిటీలోని వీధుల్లో
# వెలగని విద్యుత్ దీపాలు

### ఇబ్బంది పడుతున్న పట్టణవాసులు
### ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం
### నిధులు లేవంటున్న అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24(నమస్తే ఉదయం) గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అంధకారం నెలకొన్నది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఓ వైపు భారీగా కురిసిన వర్షాలతో ఏర్పడిన గుంతల రోడ్లు, మరోవైపు లైట్లు వెలగక చీకటి కమ్ముకోవడంతో ఎప్పుడూ ఏం జరుగుతుందోనని జనం భయపడుతున్నారు. భీంనగర్ లో రోజుల తరబడి వీధి దీపాలు వెలగడం లేదని మున్సిపాలిటీ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందిని అడిగితే కొత్త లైట్లు లేవు, లైట్లు రిపేర్‌కు ఇచ్చాం, రేపు, ఎల్లుండి వచ్చి పెడుతామని సమాధానం ఇస్తున్నారని పట్టణవాసులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వీధుల్లో వరద ప్రవహించడంతో గుంతలమయంగా మారిన రోడ్లతో పాటు పశువులు రోడ్లపై ఉండడంతో చీకట్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో తమ సమస్యలను పాలకులకు విన్నవించి పరిష్కరించే అవకాశం ఉండగా.. మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగియడంతో ఎవరికి చెప్పినా సమస్యలు పరిష్కారం కావడం లేదని పట్టణ ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి వరకు విధులు నిర్వహిస్తున్న ధశరథ్ ఏనాడు పట్టించుకోలేదు. ఇటీవల బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో వచ్చిన జానకీరామ్ సాగర్ అయిన మున్సిపాలిటి నెలకొన్న సమస్యలపై స్పందించి పరిష్కరిస్తారని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో
# మెడల్స్ ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్షిప్

### విజయ దుంబి మోగిన కూకట్పల్లి ఫోర్త్ ప్లేస్ విద్యార్థి విద్యార్థినులు

కొత్తకోట, ఆగస్టు 24(నమస్తే ఉదయం) ఆదివారం హైదరాబాద్ లిమహానగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసుఫ్ గూడ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ టు స్పోర్ట్స్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు హైదరాబాద్ కూకట్ పల్లి బ్రాంచ్ గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు వెండి పథకాలతో పాటు ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. హైదరాబాద్ ఇంచార్జ్ సీనియర్ కరాటే మాస్టర్ పృధ్వీరాజ్ తెలిపారు గెలుపొందిన విద్యార్థులలో కథస్ విభాగంలో దీక్షిత, సాయి భవన తేజు మౌనిక యశ్వంత్ బంగారు పథకాలు, సాయి పల్లవి వెండి పతకం సాధించారు కుమ్మితే విభాగంలో కౌశిక్ నారాయణ బంగారు పతకం చరణ్ వెండి పతకం సాధించారు . ప్రతిభ చాటిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతి మీదిగా పథకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్రాంచ్, విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ ని అభినందించిన క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ, జి హరీష్ యాదవ్ జాఫర్ సాదిక్ ఇంతియాజ్ ఎస్ కే బాబా అజ్మీర్ శ్రీశైలంలు పాల్గొన్నారు.



ప్రతిభ చాటిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు

# రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు: జస్టిస్ సుదర్శన్ రెడ్డి

దేశంలో ప్రస్తుతం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హరించి వాటిని కేవలం మున్సిపాలిటీల స్థాయికి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "దేశంలో అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టు లాంటిది. జీఎస్టీ విధానంలో మార్పులు తీసుకురావడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా విధానాలు రూపొందించడం వంటి చర్యలు సమాఖ్య వ్యవస్థను తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే, రాష్ట్రాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కేవలం మున్సిపాలిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు.దేశమంటే రాష్ట్రాల సమాహారం అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జస్టిస్ రెడ్డి నొక్కి చెప్పారు. "భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంది. మన రాజ్యాంగం కూడా రాష్ట్రాల ఐక్యతకే పెద్దపీట వేసింది. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాపాడుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య హక్కుల కోసం తమిళనాడు



ముఖ్యమంత్రి స్టాలిన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ గట్టిగా పోరాడుతున్నారని ప్రశంసించారు.తన న్యాయవాద వృత్తిని గుర్తుచేసుకుంటూ, "గత 52 ఏళ్లుగా న్యాయమూర్తిగా నేను రాజ్యాంగాన్ని నిలబెట్టాను. ప్రజలు నాకు అవకాశం ఇస్తే, భవిష్యత్తులో కూడా రాజ్యాంగాన్ని కాపాడటానికి, దాని విలువలను పరిరక్షించడానికి కట్టుబడి ఉంటాను. నాపై నమ్మకం ఉంచిన ప్రజలను గానీ, రాజ్యాంగాన్ని గానీ నేను ఎప్పటికీ నిరాశపరచను" అని హామీ ఇచ్చారు. అంతకుముందు, పాలనలో తమిళనాడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి వర్ధంతి సందర్భంగా నివాళులు

### ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రికి నివాళులర్పించిన నాయకులు



తన తండ్రి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



తన తండ్రి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, పూజారి జి సత్యనారాయణ శర్మ



ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సీతా దయాకర్ రెడ్డి, ఎం చంద్రశేఖర్ రెడ్డి

దేవరకద్ర, ఆగస్టు 24(నమస్తే ఉదయం) దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు గొవినోళ్ల మధుసూదన్ రెడ్డి తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సొంత గ్రామం దమగ్నాపూర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్ జే బోయజ్, వనపర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, కొత్తకోట మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు,వనపర్తి కృష్ణ రెడ్డి,కొత్తకోట 1వ. వార్డ్ మాజీ కౌన్సిలర్ బాలయ్య గారి కొండా రెడ్డి, హరీష్ రెడ్డి, పెంటన్న యాదవ్, కళ్యాణ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జిఎంఆర్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733